GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP

JOIN NOW

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 174 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 25 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024


దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్

# గ్రూప్-1 విజేతలకు ఊరట

-సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం

-అక్టోబర్ 16కు విచారణ వాయిదా



పునః మూల్యాంకన ఆదేశాలపై స్టే

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలు న్నాయా? అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఉత్తమ్, రేవంత్ మాటలకు పొలికేది

-కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు-

చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా

-ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు-

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



2 లో

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

-అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు-

నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి

-ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు-

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే

**పాట్నా,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు.



# ఆర్టీసీలో ఎఐ వినియోగం

- మరింత వేగంగా సేవలకు నిర్ణయం
- ఎఐ వినియోగం కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు
- ఆర్టీసీ యాజమాన్యానికి మంత్రి పొన్నం అభినందన

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగు పరుచుకునేందుకు ఆర్‌టిసి మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు- సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. దేశంలోనే తొలిసారిగా ఎఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా తెలంగాణ ఆర్‌టిసి నిలిచింది.



# గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా

- గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్
- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

**హైదరాబాద్,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు . కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు.



# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

▶▶ హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జిపిసి ప్రారంభం

▶▶ హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు



**హైదరాబాద్,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిట- సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు- చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు- చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు-) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు.

2లో

# వర్షాల హెచ్చరిక నేపథ్యం

## గిన్నిస్ బతుకమ్మ వేదిక సరూర్‌నగర్‌కు మార్పు

**హైదరాబాద్,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

బతుకమ్మ ఉత్సవాలను ఎల్‌బి స్టేడియం నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి మార్చారు. ఈనెల 28 న ఎల్.బీ. స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన గిన్నిస్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఈవెంట్ ను 29 వ తేదీకి వాయిదా వేసినట్లు- రాష్ట్ర పర్యాటక శాఖ తెలియచేసింది. ఈ వరల్డ్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవాన్ని ఎల్.బీ. స్టేడియంలో కాకుండా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు- తెలిపింది. సరూర్ నగర్ లో సెప్టెంబర్ 29 న నిర్వహించే అతిపెద్ద బతుకమ్మ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవుతారని తెలిపింది. వరసగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఎల్.బి స్టేడియం నుండి సరూర్ నగర్ స్టేడియంకు మార్చినట్లు- ఒక ప్రకటనలో పర్యాటక శాఖ తెలియచేసింది.

మొదటిపేజీ తరువాయి

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.





మొదటిపేజీ తరువాయి

# గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా

గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ–ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా–టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ–ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు–ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు–ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు– గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు–చేయాలని డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

# ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది

## -కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు-చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా

## -ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు-కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ–ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు–.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు– లేదు. ద్రోహం చేసినోళ్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు– ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ–ఎంసీ ల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటు–న్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్ట్ చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి,



50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు– బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

మొదటిపేజీ తరువాయి

# ఆర్టీసీలో ఎఐ వినియోగం

ఎఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ– పార్ట్‌నర్స్ ఎల్ఎల్‌పి అనే సంస్థ ఆర్‌టిసికి తోడ్పాటు– అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. సంస్థలో ఎఐ వినియోగం కోసం ఒక ప్రత్యేక టీంను యాజమాన్యం ఏర్పాటు– చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి ఆ టీ–ంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఎఐ వాడకంపై ఆ టీమ్‌కు హన్స ఈక్విటీ– పార్ట్‌నర్స్ శిక్షణ ఇస్తోంది. ఎఐ ప్రాజెక్టులో భాగంగా మొదట 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిని ఎఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. త్వరలోనే ఎఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ఎ÷–లాన్ చేస్తోంది. రోజు, తిథి, పండుగులు, వారాల్లో ఎఐ మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు– చేయనుంది. ఆర్‌టిసిలో ఎఐ ప్రాజెక్ట్ అమలు తీరు గురించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇటీ–వల రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్‌టిసి ఎండి, విసి సజ్జనార్, ఆర్‌టిసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆధునిక రవాణా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు– సంస్థను ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతం చేయడం కోసం 2021 నుంచే అమలు చేస్తున్న స్ట్రాటజిక్ డిప్లాయ్మెంట్ ప్లాన్ (ఎస్‌డిపి) కీలక పాత్ర పోషిస్తున్నదని ఆర్‌టిసి ఉన్నతాధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి నెలా ఎస్‌డిపి సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, స్వల్పకాలిక – దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకుని, వాటి అమలులో సంస్థ చురు–కై–న చర్యలు తీసుకుంటు–న్నదని వివరించారు. తమ పనితీరు మెరుగుపరచుకోడానికి ఎఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి ఉన్నతాధికారుల కృషిని అభినందించారు.ప్రపంచంలో ప్రస్తుతం ఎఐ ప్రభావితం చేయని రంగమే లేదని, రవాణా వ్యవస్థలో మార్పులను గుర్తించి ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఎఐని వినియోగించుకోవాలని భావించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ఎఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి ఆర్‌టిసి మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా పనిచేస్తూ 2021 నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఎస్‌డిపి అమలు, ఎఐ ప్రాజెక్ట్ రూపకల్పనలో విశేషంగా తోడ్పడిన హన్స ఈక్విటీ– పార్ట్‌నర్స్ ఎల్ఎల్‌పికి చెందిన త్రినాధబాబు, సునీల్ రేగుళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేసేందుకే ఎఐ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తెలిపారు. ఎఐ వినియోగం వల్ల సేవల్లో మరింత వేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటు–ందని ఆయన వివరించారు. ప్రయాణికుల అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగంలో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టిజిఎస్ ఆర్‌టిసి నిలవడం గర్వకారణమని అన్నారు.ఈ సమావేశంలో సంస్థ ఈడీలు మునిశేఖర్, ఖుర్షీషా ఖాన్, వెంకన్న, రాజశేఖర్, సిటిఎం శ్రీదేవి, సిపిఎం ఉషాదేవి, సిఈఐటి శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

ఐటీ–, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ– సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ– సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ– సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం–టె–లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ– సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ– సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.

# కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారని అనుకున్నారు

## కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన ప్రజలు

## కరీంనగర్ డాక్టర్ దంపతులను పార్టీకి ఆహ్వానించిన కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. దేవుని పేరు చెప్పి ఓట్లు–వేసుకోవడం ఒక్కటే బీజేపీకి తెలుసన్న కేటీఆర్.. దేవుని పేరు చెప్పారనే కరీంనగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలుపించారని అన్నారు. కాంగ్రెస్ దొంగ మాటలు హైదరాబాద్ ప్రజలు నమ్మలేదని.. కానీ ఊళ్లలో నమ్మి మోసపోయారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. బుధవారం కరీంనగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డిని కేటీ–ఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్నతో గౌరవించాలి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్



కసామాజిక ఉద్యమానికి నాంది పలికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్త్రీ విద్యా, స్త్రీ సాధికారిక కోసం, మూఢనమ్మకాల నిర్మూలన కోసం, అహర్నిశలు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారతరత్న బిరుదుతో గౌరవించాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. సత్యశోధక స్థాపన 152 వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో గల మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు మాలి మహా సంఘం మరియు సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాలులర్పించిన పిదప మీడియాతో మాట్లాడుతూ ...పూలే దంపతులు 24 సెప్టెంబర్ 1873న "సత్యశోధక సమాజాన్ని" స్థాపించి సమసమాజ నిర్మాణం కోసం, స్త్రీ విద్యా ,స్త్రీ సాధికారత, స్త్రీల హక్కుల కోసం ,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు తమ జీవితాంతం కృషి చేసిన గొప్ప త్యాగమూర్తులని వారిని ఆదర్శంగా తీసుకుని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిబాపూలేను తన గురువుగా భావించి భారత రాజ్యాంగాన్ని రాశారని ఈ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీల కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ఈ దేశంలో సామాజిక న్యాయం లభించడం లేదని దానికోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అంత గొప్ప మహానుభావులు ఈ దేశంలో ఉన్న కుల వ్యవస్థ రూపుమాపడానికి పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కులు కల్పించడానికి కృషి చేసిన పుణ్య దంపతులు కాబట్టి వారికి "భారతరత్న బిరుదు" ఇచ్చి గౌరవించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాలి మహా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగి సాంబన్న , రాష్ట్ర కోశాధికారి, సతీష్ గురుణులే ,జిల్లా అధ్యక్షులు విజయ్ వాడగురే, కార్యవర్గ సభ్యులు కోట్రంగి అనిల్, డాక్టర్ రమేష్ ,రాగి రాం కిషన్, సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యులు మనిషా గురునులే, కల్పన పెట్కులే, అంజలి పెట్కులే, సుహర్ష వాఢయి, అద్విక్ పెట్కులే తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కెఓసి ప్రాజెక్టు 2 ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న గ్రామస్తులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

మందమర్రి మండల సానంగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్కె ఓసి ప్రాజెక్టు 2 విస్తరణ కోసం చేపట్టిన గ్రామ పంచాయతీ ప్రజల అభిప్రాయ సేకరణను గ్రామస్తులు పలువురు అడ్డుకోవడం జరిగింది. అధికారులు తహసిల్దార్ ఓసి కి సంబంధించిన విస్తరణ పనుల కోసం గ్రామపంచాయతీ పరిధిలోని అవసరమైన భూముల కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడానికి గ్రామానికి వచ్చారు వచ్చిన అధికారులను గ్రామస్తులు అడ్డుకొని ఓసి విస్తరణ చేస్తే గ్రామానికి నష్టమని భూగర్భ జలాలు, వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం, గ్రామం పై ఓసి మట్టి పడుతుందని పేలుళ్లకు ఇల్లు నష్టపోవాల్సి వస్తుందని తెలియ చెప్పారు. గ్రామ అభివృద్ధికి విరోధంగా ఉంటుందని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. రైతులకు సంబంధించిన భూములు లేకపోయినప్పటికీ గ్రామానికి నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఓసి పనులను విరమించుకోవాలని పలువురు గ్రామస్తులు అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విస్తరణలో భాగంగా ప్రజలకు సంబంధించిన పట్టా భూములు లేవని అనుమతి ఇవ్వాలని కోరారు కోరడం జరిగింది. ఎంత నచ్చచెప్పి ప్రజలు వినకుండా ఓసి వద్దే వద్దని ఒకే అభిప్రాయంపై ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బచ్చలి ప్రవీణ్ కుమార్, ఎండీ ఫీరోజ్, అసంపల్లి శివకుమార్, బచ్చలి రాములు, రామగిరి కుమారస్వామి, పెద్దపెల్లి రాజరాం, చిందం శంకర్, ఆసంపల్లి అనిల్ కుమార్, ఎండీ అఫ్రోజ్, చిరుత గోపి, ఆవుల రమేష్, బండి ప్రసాద్, అరికిళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే.. ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల

సమయజ్యోతి న్యూస్
నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 24.

నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ౮౩౮ మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:**




ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో ని కృష్ణవేణి ఉన్నత పాఠశాల లో బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి శివాజీ చౌక్, పాతబస్టాండ్, మహాలక్ష్మి ఆలయం, నడిమి గల్లి, మార్కెట్ మీదుగా పెద్ద చెరువు వరకు ఊరేగింపు గా వెళ్తుబతుకమ్మ ను నిమజ్జనం చేసారు. మొదటిరోజు ఎంగిలిపుల బతుకమ్మ, రెండొవరోజు అటుకుల బతుకమ్మ, మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నల్గొవ రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదోవరోజు అట్లాబతుకమ్మ, ఆరోవరోజు అలిగిన బతుకమ్మ, ఏడవా రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదోవ రోజు వెన్నముద్దాల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ లుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ విగ్నేశ్వర్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, పాఠశాల పర్యవేక్షకుడు రాజేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# టిపిసిసి అధ్యక్షుడి ని కలిసిన సామ రూపేష్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

ఆదిలాబాద్ లియువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డిలి బుధవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మకంటి మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా ఆయనను కలిశారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో లిటిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిలి కలిసిన సామ రూపేష్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అదిలాబాద్ నియోజకవర్గంలో నడుస్తున్న రాజకీయాలపై ఆయన అడుగగా లిసామ రూపేష్ రెడ్డి పలు అంశాలను ఆయన దృష్టికిలి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారని ఈ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని ఆయనను కోరారు. అయితే ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.

## కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షం

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

రైతుల సాగులో కష్టాలు తెప్పించి రోడ్డు ఎక్కించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ - మాగనూర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మండలంలోని టై రోడ్డు జాతీయ రహదారి 167 పై రోడ్డు కూడలిలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెంరామ్మో హన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా, రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటివరకు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ జరగలేదని, రైతు భరోసా అంతంతే అందిందని, రైతు చనిపోతే వచ్చే ఐదు లక్షలు ఇవ్వడం లేదని ఆరోపించారు. గత రెండేళ్లుగా రైతులు పండించిన పంటకు సరైన మార్కెట్ ధర లేక అవస్థలు పడ్డారని వాపోయారు. రైతులు ప్రభుత్వంపై కక్ష తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో స్వేచ్ఛగా తిరిగేది కష్టంగా మారుతుందని ఆయన అన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచేందుకు చూస్తుంటే తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు ఛోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్



నాయకులు జోక్యం చేసుకొని ఆల్మట్టిపై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో తెలంగాణలో రైతులకు సాగునీటి కష్టాలు తప్పవని హెచ్చరించారు. సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులను మద్దతు ధరకు అందిస్తూ, రైతన్నలకు సమయానికి యూరియా అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని, రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు, రైతులు కోరుతున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాగనూర్ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, కృష్ణ మండలం నాయకులు శివ పాటిల్,మాజీ సర్పంచులు వై.శివప్ప, రామకృష్ణ,అమ్రేష్, శంకరప్ప,సురేష్, హన్మంతు, రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## పన్నుల తగ్గింపు.. సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనసన మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసీలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కాని ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకు కూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

## 26న దివ్యంగులకు ఆర్థిక పునరావాస పథకం ఇంటర్వ్యూలు



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన దివ్యంగులకు ఆర్థిక పునరావాస పథకానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు 26న ఉదయం 11 గంటలకు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లుగా, దరఖాస్తుదారులు నిజ ధ్రువీకరణ పత్రాలతో మూడు సెట్ల జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక



**సమయజ్యోతి న్యూస్**

**ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి రుచిత్, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లుగా బుధవారము పీఈటి ముత్తెన్న ఒక ప్రకటనలో తెలిపారు. రుచిత్ ను ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ అధ్యాపకులు అభినందించారు.

## స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ అక్టోబర్ 2 వరకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో, గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాలు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో నిర్వహించే వైద్య శిబిరాలను బుధవారము రాజన్న జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా.ఎస్.రజిత, ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమం ప్రత్యేక వైద్య నిపుణులతో నిర్వహించే వైద్య శిబిరాలను తనిఖీ నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి, వెంకటాపురం ఆరోగ్యం ఉపకేంద్రాలలో వైద్య శిబిరాలను తనిఖీ నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. మహిళలందరికీ ప్రాథమికంగా హిమోగ్లోబిన్, మూత్రము, షుగరు, రక్త పోటు పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స అందించాలని, మహిళలను ఆరోగ్య కరమైన సమతుల పోషకా ఆహారము మరియు వ్యక్తిగత పరిసరాల, పరిశు భ్రత పై చైతన్యవంతులు చేయాల్సిందిగా సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్బిఎస్కె డా.నహిమ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## దేశ ప్రజలపై లక్షల కోట్ల భారం వేసిందే బిజెపి మోడీ

### : ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**



జీఎస్టీ తగ్గింపుతో నిజామాబాద్ బిజెపి ఎంపీ అరవింద్ గత మంగళవారం మాట్లాడుతూ జీఎస్టీ లతో తెంగాణ లోని ప్రతి వ్యక్తి కి నెలకు 5000 మిగిల్చాము అంటున్నాడు, ఎంపీ రఘునందన్ రావు 15,000 మిగిల్చాము అంటే.....గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా జీఎస్టీ పేరు మీద ధరలు పెంచి తెలంగాణ లోని ప్రతి వ్యక్తి నుండి నెలకు 5 వేలు దోచుకున్నది బిజెపి కేంద్ర ప్రభుత్వమే అన్నది పరోక్షంగా ఒప్పుకున్నట్టే కదా అని బుధవారం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2017 సంవత్సరము నుండి కొత్తగా జీఎస్టీ పెట్టి పప్పు, ఉప్పు, సబ్బు, నూనె, షర్ట్, పాయింట్, టివి, సైకిల్ మోటార్, కారు ఇలా అన్నిరకాల వస్తువుల ధరలు పెంచి ప్రజలను పీడించింది మీ బీజేపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. సమయం సందర్భం వచ్చినపుడు మీకు ఇదే ప్రజలు ఓట్ల కోతలు పెట్టడం ఖాయమని అన్నారు.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు

### గండ్రత్ సుజాత,సాజిద్ ఖాన్,సంజీవరెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ యందు బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి,శాలువా తో సన్మానించిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత ఆశన్న,మాజీ డీసీసీ అధ్యక్షులు సాజీద్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ అల్లూరి సంజీవ్ రెడ్డి.అనంతరం జిల్లా లోని పలు అభివృద్ధి పై పనులపై కలెక్టర్ తో చర్చించారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ అంబకంటి అశోక్,మాజీ ఎంపీటీసీ వెంకటి,రాజేశ్వర్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కళాభవన్ స్థల సమస్యను విచారించి పరిష్కరిస్తాం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**మహబూబ్ నగర్ జిల్లా.**

అంబేద్కర్ కళాభవన్ స్థలంలో ఉర్దూఘర్ పనులు నిలిపేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన అంబేద్కర్ కళాభవన్ పరిరక్షణ సమితి జేఏసీ నాయకులు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి జేఏసీ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన రెడ్డికి అంబేద్కర్ కళాభవన్ 1992లో అప్పటి ప్రభుత్వం స్థానిక జిల్లా కేంద్రంలో ఎస్సీల అభివృద్ధికై కేటాయించిన స్థలంలో అంబేద్కర్ కళాభవనం ఆడిటోరియం నిర్మాణం చేశారు. అట్టి కళాభవన్ లో అనేక సెమినార్లు, సమావేశాలు, ప్రభుత్వ వివిధ కార్యక్రమాలు జరుపుకోవడం జరిగింది. అంబేద్కర్ కళాభవన్ స్థలం విషయంలో దళితుల, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించి కులాల మధ్య ఘర్షణ సృష్టించాలని కొంతమంది కుట్రలు పన్నుతున్నారని జేఏసీ నాయకులు అన్నారు. అంబేద్కర్ కళాభవనం స్థలంలో ఉర్దూఘర్ కు స్థలం కేటాయిస్తామని చెప్పడం సమంజసం కాదని వారు అన్నారు. దళితులకు కేటాయించిన అంబేద్కర్ కళాభవన్ స్థలంలో ఉర్దూఘర్ నిర్మాణం చేపట్టడం వలన భావితరాల మా జాతీ ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉర్దూఘర్ కు స్థలం పట్టణంలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలంలో గాని లేదా వాక్ బోర్డు భూములలో గాని నిర్మాణం ఎక్కడ చేపట్టిన మాకు అభ్యంతరం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. వారు సానుకూలంగా



స్పందిస్తూ దీనిపైన విచారణ చేయిస్తానని జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, అధ్యక్షులు పాతూరు రమేష్, అధికార ప్రతినిధి యాంకీ రమేష్, కార్యదర్శి పడకంటి యాదగిరి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కోఆర్డినేటర్ మొలకలపల్లి గోపాల్ మహారాజ్, దోమ రంజిత్ కుమార్, దళిత నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు, పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 24.**

రాత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బతుకమ్మలకు పూజలు చేశారు. సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అంతకుముందు పలువురు మహిళా ఉద్యోగులు వేసిన రంగవల్లులను కలెక్టర్ పరిశీలించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంపొందేలా రంగవల్లులను రూపొందించిన ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# “కపాస్ కిసాన్” మొబైల్ యాప్ తో పత్తి రైతులకు సులుభమైన విక్రయ ప్రక్రియ.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

“కపాస్ కిసాన్” మొబైల్ యాప్ పత్తి రైతు 2025–26 పంట సంవత్సరంలో ఎంఎస్పి కింద సీసీఐ కి కపాస్ (పత్తి) విక్రయించడానికి “కపాస్ కిసాన్” మొబైల్ యాప్ డౌన్లోడ్,గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ ఐఓఎస్ స్టోర్ మరియు పత్తి కొనుగోలు కార్యాచరణ,ప్రణాళిక పై బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,సంబంధిత అధికారులతో ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025–26 కి సంబందించిన పత్తి కొనుగోలు కార్యాచరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయుటకు కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.”కపాస్ కిసాన్” మొబైల్ యాప్ ద్వారా పత్తి రైతులకు సులభమైన విక్రయ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇది పత్తి రైతులకు శుభవార్త అని చెప్పారు. 2025–26 పంట సంవత్సరంలో కనీస మద్దతు ధర (ఎంఎస్పి) కింద కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కు పత్తిని (కపాస్) విక్రయించేందుకు,కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన “కపాస్ కిసాన్” మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.రైతులు తమ పత్తిని ఎంఎస్పి కింద విక్రయించాలంటే,ఈ యాప్ ద్వారా ముందుగా నమోదు చేసుకోవడం అవసరం అన్నారు. యాప్ లభ్యత కోసం గూగుల్ ప్లే స్టోర్ (ఆండ్రాయిడ్),ఆపిల్ ఐఓఎస్ స్టోర్ (ఐఫోన్) లో డౌన్లోడ్ చేయాలన్నారు. యాప్ ఉపయోగాలలో రైతు నమోదు,పత్తి విక్రయానికి స్లాట్ బుకింగ్,ధరల సమాచారం,సమీప సీసీఐ కొనుగోలు కేంద్రాల వివరాలు,తదితర సమాచారం ఉంటుందన్నారు.రైతులు వెంటనే “కపాస్ కిసాన్” యాప్ ను డౌన్‌లోడ్ చేసుకుని,తమ వివరాలతో నమోదు చేసుకోవాలని కోరారు. ఇది రైతులకు పారదర్శకంగా, వేగంగా, సురక్షితంగా పత్తి విక్రయించే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. అనంతరం పత్తి కొనుగోళ్ల కార్యాచరణ పై చర్చించి,పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో 2025–26 ఆర్థిక సంవత్సరం ఈ వానాకాలం సీజన్ లో 5 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధి(ఆదిలాబాద్, బోథ్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, జైనథ్)లో వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం 4,31,042 ఎకరాలలో 33.47 లక్షల క్వింటాళ్లు పత్తి పంట సాగు చేయబడుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. 11 సిసిఐ,36 జిన్నింగ్ కేంద్రాల్లో రోజుకు సగటున 10,490 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. సిసిఐ మార్గదర్శకాల ప్రకారం పత్తి పంటను క్వింటాలుకు 7521/– రూపాయల కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆధార్ ప్రామాణికం కావున రైతులు వెంట ఆధార్ ఉంచుకోవాలని, ఓటీవీ, క్యూఆర్ కోడ్,బయోమెట్రిక్ లను వినియోగించుకోవాలన్నారు. రైతులు”కపాస్ కిసాన్” మొబైల్ యాప్ ద్వారా స్వీయ–నమోదు ఆధారిత స్వీయ–నమోదు ప్రతిపాదించబడిందన్నారు. రైతులు ఎంఎస్పీ కింద సీసీఐ కి పత్తిని విక్రయించడానికి





తప్పనిసరిగా స్లాట్‌ను నమోదు చేసుకోవాలన్నారు. ఏఈవో లు గ్రామంలోని రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని,రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి స్లాట్ లను బుక్ చేసుకోవాలని అన్నారుఅమ్మకాలు మరియు కొనుగోలు, నాణ్యత తనిఖీలు (ఉదా., తేమ శాతం) పర్యవేక్షించడానికి రైతుల ఫిర్యాదులను పారదర్శకంగా పరిష్కరించడానికి స్థానిక పర్యవేక్షణ కమిటీ (ఎల్ఎంసీ)”ని ఏర్పాటు చేయాలన్నారు. ఏదైనా సమస్య ఏర్పడితే,” స్థానిక పర్యవేక్షణ కమిటీ సీసీఐ కొనుగోళ్లనువాయిదా వేయవచ్చున్నారు. మార్కెట్ యార్డులు,గిన్నింగ్ ఫ్యాక్టరీలలో ఎలక్ట్రానిక్ వెయి బ్రిడ్జిలు,కాటన్ తేమ మీటర్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలన్నారు. వెయి బ్రిడ్జిలు ప్రారంభానికి ముందు లీగల్ మెట్రాలజీ విభాగం ద్వారా ధృవీకరణ పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్,ట్రైనీ కలెక్టర్ సలోని,డీఎస్పీ జీవన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి గజనంద్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలకు బాల్కొండ విద్యార్థులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం కృష్ణవేణి హైస్కూల్ పాఠశాల విద్యార్థులు స్నేహరెడ్డి, సహస్ర, సమన్విత, ఈ నెల 25 నుండి ముప్కాల్ మండలం భూదేవి ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లుగా బుధవారము ప్రిన్సిపల్ విజయ కర్తన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, ఆయ విద్యార్థులను అభినందించారు.




# పేరు మోసిన నేరస్తుడి అరెస్టు

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 24.**

మహారాష్ట్ర లోని ధర్మాబాద్ కేంద్రం తోపాటు తెలంగాణ రాష్ట్రం సరిహద్దు జిల్లాల్లో ఎన్నో అక్రమాలకు పాల్పడుతూ, ఇసుక బియ్యం అక్రమ రవాణా, ఇంకా ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్న పేరు మోసినా నేరస్థుడు షేక్ రౌఫ్ అలియాస్ షేక్ రౌఫ్ రహీం(36) ను నిర్మల్ పోలీసులు అరెస్టు చేసినట్లుగా బుధవారము జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఒక ప్రకటనలో వెల్లడించారు. భైంసా టౌన్ పోలీస్ స్టేషన్, బాసర పోలీస్ స్టేషన్, నిర్మల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్, తానూర్ పోలీస్ స్టేషన్ లలో ఇప్పటికే కేసులు నమోదు జరిగాయి.




# కోటపాటి జన్మదిన వేడుకలు.. యువత రక్త దానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ పట్టణంలో బుధవారము ప్రముఖ రైతు నాయకుడు గల్ఫ్ కార్మిక నేత ఆర్మూర్ వాసి కోటపాటి నరసింహం నాయుడు 66 వ జన్మదిన వేడుకలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొని, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానానికి స్పందన వచ్చింది. ఇండియన్ రెడ్ క్రాస్సొసైటీకి రక్తదాన ప్యాకెట్లు అందజేశారు. రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు సంగం అనిల్ కుమార్, పోల్కం వేణు, పట్టణ అధ్యక్షులు మందుల బాలు, నిర్వహకులు న్యాయవాది ఊరే బాలయ్య, రమేష్, సునీల్ పిప్పిరి, కొక్కుల విద్యాసాగర్, చేపూర్ రుక్మాజి, నరేష్ వర్మ, గడ్డం ఉదయ్ కుమార్, నక్కల చిన్నారెడ్డి, సంఘం అనిల్ కుమార్, పోల్కం వేణు, మందుల బాలు పాల్గొన్నారు.



# టౌన్ లో బీఆర్ఎస్ కు బిగ్ షాక్,పార్టీకి గుడ్ బై చెప్పిన 3 వార్డుల అధ్యక్షులు

## కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ కు పెద్ద షాక్ తగిలింది. పట్టణంలోని మూడు వార్డులకు చెందిన బీఆర్ఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ గూటికి చేరారు. బుధవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో18 ,19 వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు లంక కార్తీక్,ఎండి మతీన్ లతో పాటు 15వ వార్డు బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు బబిత కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్,కోశాధికారి షేక్ చాంద్ పాషా,సలహాదారు మహ్మద్ షరీఫ్,వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదీర్ తో పాటు కార్యవర్గ సభ్యులు,పట్టణంలోని రణదివేనగర్,గాంధీనగర్ కు చెందిన పలువురు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. వాందరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. పార్టీకి ఒక రక్షణ కవచంలా తాను పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఎవరు వచ్చినా పార్టీలోకి ఘన స్వాగతం పలుకుతామన్నారు. బీఆర్ఎస్ వార్డ్ ప్రెసిడెంట్ ల చేరికతో ఆయా వార్డుల్లో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,5వందలకే గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి మంచి పథకాలు ప్రజలందరికి చేరుతూ మిగతా పార్టీలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అంతా కలిసి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెమ్మ సంతోష్ రావు,మునిగిల విఠల్,భూపెల్లి శ్రీధర్,సుధాకర్ గౌడ్,అల్చెట్టి నాగన్న కొండ గంగాధర్,రఫీక్,దేవిదాస్,శ్రవణ్ నాయక్,చాంద్ పాషా,చిత్రు,సలీం,మహేందర్,సాహెబ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బుద్దికొండలో గల దుర్గాదేవి మండపాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 24 బజార్ హత్నూర్**

నేరడిగొండ మండలంలోని బుద్దికొండ గ్రామంలో నిర్వహించిన దుర్గాదేవి మండపాన్ని నేడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి భవాని మాత భక్తులు సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మండపం వద్ద బోరు వేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించి తప్పకుండా బోర్ వెయిస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట దేవేందర్ రెడ్డి, లవకుమార్ రెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు



# స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యం.

## బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మెర్వ రాజు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**అమరచింత వనపర్తి జిల్లా.**



రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేద్దామని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెర్వ రాజు అన్నారు. నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మెర్వ రాజును అమరచింత పట్టణ బిజెపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు డాక్టర్ మంగ లావణ్య, సీనియర్ నాయకులు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, 9 వార్డు బూత్ అధ్యక్షుడు నెల్లికొండి అరేందర్ రెడ్డి, రఘురాంరెడ్డి, కుర్వ మహేష్, మంగలి వినోద్, క్యామ భరత్, సాంబారి సత్యం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 100 డయల్ దుర్వినియోగానికి పాల్పడ్డ వ్యక్తికి 3 రోజుల సాధారణ జైలు శిక్ష

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

మద్యం మత్తులో 100 డయల్ ను దుర్వినియోగం చేసిన బాల్కొండ వాసి మొహమ్మద్ సౌకత్ అలీ (32) కి ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మూడు రోజుల సాధారణ జైలు శిక్షణ విధించారని బుధవారము ఎస్సై శైలేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డయల్ 100 నంబర్ అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించాలి. సరదాగా లేదా మద్యం మత్తులో లేదా తప్పుడు సమాచారంతో పోలీసులకు కాల్ చేయడం చట్టరీత్యా శిక్షార్హం. ఇలాంటి తప్పుడు కాల్స్ వలన నిజమైన అత్యవసర పరిస్థితుల్లో సహాయం ఆలస్యమవుతుందని, బాల్కొండ పోలీస్‌లు ప్రజల భద్రత, శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తారని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు.




# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవాహ్ వుచ్చిడి పద్మారెడ్డి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ చీకోడ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని, ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ఎస్ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో 6 నామపూర్ ఉపమండల పరిదిలోని 4 గ్రామాలనుండి 26 మంది గణవేశదారి స్వయంసేవకులు, 6 గురు బాల స్వయం సేవకులు, 14 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.

ఆత్మకూరు పట్టణానికి 15 కోట్లు మంజూరు అయిన శుభ సందర్భంగా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో గాంధీ చౌరస్తా నందు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి సహచర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. డి.రహమతుల్లా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పూర్వ వైభవం కోల్పోయిన ఆత్మకూరు పట్టణానికి కొత్త రూపురేఖలు మారే విధంగా కృషిచేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి ఆత్మకూరు పట్టణ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. అతి త్వరలో జూరాల గ్రామం మీదుగా కొత్త బ్రిడ్జి నిర్మాణానికి త్వరలో భూమి పూజ ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, నిరంతరం ప్రజలకు పనిచేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లో కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల రుణమాఫీ, ఉచిత కరెంటు, ఫ్రీ బస్సు, వరికి బోనస్, అనేక కార్యక్రమాలు చేపడుతూ, రాష్ట్రం అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, తులసిరాజు యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# అంత్యక్రియలకు ఆర్థిక సహాయ అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన ధరావస్తు లక్ష్మి కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, మృతురాలి అంత్యక్రియల నిర్వహణకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి 5 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. కార్యకర్తలు ఆ కుటుంబానికి అందజేశారు.



# కేటాయించిన 2 బెడ్ రూమ్ లోకి రాకపోతే పట్టా రద్దు చేస్తాం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి



మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వం పేదలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 243 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి సంవత్సరం కావస్తున్న లబ్ధిదారులు ఇంకా ఇంట్లో రాలేదని తెలిపారు. లబ్ధిదారులు వారికి కేటాయించిన ఫ్లాట్లలలో వారం రోజులలో డబుల్ బెడ్ రూమ్ ఇంట్లోకి రాకపోతే దర్యాప్తు చేసి ఇచ్చిన పట్టా సర్టిఫికెట్ను రద్దు చేస్తామని మందమర్రి తాసిల్దార్ సతీష్ ఒక ప్రకటణ విడుదల చేశారు.

# పటాన్చెరు కేంద్రంగా రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

## పటాన్చెరు శాసనసభ్యులు గూడెం

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం



మరో మారు రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్చెరు కేంద్రంగా నిలవబోతోంది 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ వాలీబాల్ క్రీడలను పటాన్చెరు కేంద్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్చెరు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన తెలిపారు అండర్ 17 బాలుర వాలీబాల్ అండర్ 14 బాలురు బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులతో పాటు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు సిబ్బంది క్రీడలలో పాల్గొనబోతున్నారని తెలిపారు వీరందరికి మూడు రోజులపాటు భోజనం వసతి బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌసుద్దీన్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యానిధి పథకానికి దరఖాస్తు చేయాలి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

2025-26 వ, విద్యా సం.నకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విశ్వ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిరహించబడుచున్న “అంబేడ్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యానిధి పథకము” ద్వారా షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు 20 లక్షలు స్కాలర్షిప్ అందించడానికి నిర్ణయం తీసుకున్నదని బుధవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి పి.యరవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్ దేశాల్లో పీజీ ఉన్నత విద్య అభ్యాసం చేసే, షెడ్యూల్ కులాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 23-09-2025 నుండి 19-11-2025 వరకు ఆన్ లైన్ లో %జు-ాఖం ఓవఎంౌవ (www.telangana.epass.cgg.gov.in) నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థులకు 20.00 లక్షల తో పాటుగా వీసా, టికెట్ ఖర్చు మంజూరు చేయగలమని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు 7989384801 నంబర్ ను సంప్రదించాలి.





# దురామాత సన్నిధానంలో విశేష పూజలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివ కేశవుల ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గామాత సన్నిధానంలో బుధవారము వేద పండితులు హరీష్ శర్మ పంతులు ఆధ్వర్యంలో విశేష పూజలు, నైవేద్య సమర్పణ, హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శరయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు ఇడి విచారణకు

## హాజరైన సోనూసూద్

న్యూఢిల్లీ,సెప్టెంబర్24(సమయజ్యోతి):

బాలీవుడ్ నటుడు సోనూ సూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో విచారణకు రావాలని ఈడీ గతంలో సోనూ సూద్‌కి సమన్లు జారీ చేసింది. అయితే కొన్నిరోజులుగా పంజాబ్‌లోనే ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన సోనూ తాజాగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వాటితో సోనూ సూద్‌కి ఉన్న సంబంధాలు ప్రచారానికి తీసుకున్న డబ్బుల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు- సమాచారం. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారించింది. ఇటీ-వల సురేశ్ రైనా, యువరాజ్ సింగ్, నటి మంచు లక్ష్మి, నటు-డు విజయ్ దేవరకొండ, రానా కూడా విచారణకు హాజరయ్యారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, నల్లధనం లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగానే పలువురు సెలబ్రిటీలను ఈడీ ప్రశ్నిస్తోంది.

# జాతీయ సేవా పథకం దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సదా మురళి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం దినోత్సవం నిర్వహించారు. ప్రతి విద్యార్థి సమాజ సేవలో ముందుండాలని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజియుద్దీన్ అస్లాం, అనిత, గంగారం రాజేష్ శ్రీనివాస్ దామోదర్, సంతోష్, అనూష, అబ్దుల్ నబీ పాల్గొన్నారు.



# తెలంగాణ సికిలిగర్ సంఘం ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు

**ఆందోల్ మండల్ సెప్టెంబర్ 24 సమయజ్యోతి:-**

జహీరాబాద్ లో గత నెల రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ సిక్కు సికలిగర్ సోదరులు భారీ వర్షానికి ఇల్లులు కూలిపోవడం, వరద ప్రవహించడం, కొందరి వైతే అక్కడక్కడ ఇల్లులు కూలిపోవడం జరిగాయి. అంతేకాకుండా వరదల్లో చిక్కుకొని జరిగింది అందులో భాగంగా జైరాబాద్ ఆకులు సమాజం 10 కుటుంబాల వారి ప్రతి కుటుంబం మరణించడం జరిగింది, అందులో భాగంగా జహిరాబాద్ వాసులు సిగిల్ గారు సమాజం 10 కుటుంబాల వారు తెలంగాణ సిక్కు రాష్ట్ర సిగలి సంఘం తరపున ఏమైనా సహాయం చేస్తే బాగుంటుందని ప్రాధేయపడ్డారు, తినడానికి తిండి లేని పరిస్థితులు జీవనం నడుస్తుంది కొన్ని రోజుల భారీ వర్షాలకు నుంచి, తెలంగాణ రాష్ట్రంలో సికలిగర్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బౌరి దరియావ్ సింగ్, ఉపాధ్యక్షులు బౌరి హారజిత్ సింగ్, వీరు దృష్టికి తీసుకువచ్చారు మా పరిస్థితి కనీసం తిండి కూడా తినే స్థితిలో లేము ఎలాగైనా మాకు కనీసం సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని వేడుకున్నారు. వీరి దృష్టికి రాగానే ఈ విషయంపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర సికిలిగార్ సమాజ్ సంగం అధ్యక్షులు కలాని ఆనంద్ సింగ్, ఉపాధ్యక్షులు బౌరి జగన్ సింగ్ బుధవారం రోజున జహీరాబాద్ లో సికలిగర్ సంఘం తరపున వీరికి రైస్ బ్యాగ్, కందిపప్పు, చక్కెర, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. కమిటీ సభ్యులులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాలని గురముఖ్ సింగ్ (గుల్లు సింగ్ ), సంగారెడ్డి జిల్లా దరియావ్ సింగ్, ఉపాధ్యక్షులు హారజిత్ సింగ్, రాజు సింగ్, మోను సింగ్, వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# మహానంది అవార్డు అందుకున్న శిరీషా యాదవ్.

**హయత్ నగర్ సెప్టెంబర్ 24సమయజ్యోతి**

ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఆద్వర్యంలో హైదరాబాద్ కాచిగూడలో జరిగిన మహానంది అవార్డుల- 2025 ప్రధానోత్సవంలో హయత్ నగర్' కి చెందిన హెర్బల్ బ్యూటీ మేకప్ అండ్ నెయిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ వై.యం.శిరీష యాదవ్, ఇండియన్ బ్యూటీ అసోషియేషన్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ చేతులమీదుగా మహానంది అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శిరీష యాదవ్ మాట్లాడుతూ.... మహానంది అవార్డు పొందటం చాలా గర్వంగా, ఆనందకరంగా ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా సౌందర్య రంగంలో సేవలు అందిస్తున్న వారిని గుర్తిస్తూ ప్రోత్సహిస్తున్న ఇండియన్ బ్యూటీ అసోసియేషన్'కి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.



## అన్నపూర్ణ దేవి అవతారంలో

# దర్శనమిచ్చిన దుర్గామాత.

### ప్రత్యేక పూజలు చేసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్.

### రైస్ మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం.

**ములుగు సెప్టెంబర్ 24సమయజ్యోతి**

ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయంలో దుర్గామాత ఉత్సవ కమిటీ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత బుధవారం అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ములుగు పట్టణ కేంద్రానికి చెందిన భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ములుగు జిల్లాలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ సైతం తరలివచ్చి అన్నపూర్ణాదేవిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం రైస్ మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహన్నదాన కార్యక్రమంలో సుమారు రెండువేల మంది భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ దుర్గామాత సన్నిధికి చేరుకొని అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ములుగు జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్'తో పాటు రైస్ మిల్లర్స్'ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, రైస్ మిల్లర్ అసోసియేషన్ కార్యదర్శి సహెూదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# మాటల్లో తప్ప చేతల్లో కనిపించని పరిగి నియోజకవర్గ అభివృద్ధి

**సమయజ్యోతి పరిగి ముకుంద నాగేశ్వర్ టీజేఏసీ చైర్మన్ వికారాబాద్ జిల్లా.**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత కూడా పరిగి నియోజక వర్గానికి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఒక్క ఎకరాకు కూడా గోదావరి నది నుండి 2008లో శంకుస్థాపన చేసిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నీళ్లు మరియు కృష్ణానది నుండి 2015లో శంకుస్థాపన చేసిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నీళ్లు రాలేదు 2018లో ప్రభుత్వం సుమారు 6 కోట్లు మంజూరు చేసినా ఇప్పటి వరకు అసంపూర్తిగా ఉన్న లక్నాపూర్ ప్రాజెక్ట్ సుందరీకరణ మరియు పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఉన్న నీళ్లకు రెట్టింపు నీళ్లు ప్రాజెక్టులో ఉండేవి. పరిగి మున్సిపాలిటీలో పనులే ప్రారంభం కాని 2015లో మంజూరైన రైతు బజార్ మరియు అసంపూర్తిగా ఉన్న 2022లో మంజూరైన వెజ్ నాన్ వెజ్ మోడల్ రైతు మార్కెట్ ఇంకెప్పుడు రైతులకు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి పరిగిలో ప్రజల దశాబ్దాల పోరాట ఫలితంగా నాలుగేళ్ల క్రితం ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి, విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడానికి చర్యలే చేపట్టని ప్రభుత్వం నాణ్యమైన ఉత్తమ ఉన్నత విద్యను విద్యార్థులకు ఎలా అందిస్తుంది. తెలంగాణలో పరిపాలనా సౌలభ్యం కొరకు ఎన్నో మార్పులు చేపట్టినా పరిగి నియోజకవర్గంలో నూతన పరిగి రెవెన్యూ డివిజన్, కంకల్ మరియు దిర్సంపల్లి నూతన మండలాలు, బాబాపూర్ మరియు ఇతర అవసరం ఉన్న గ్రామ పంచాయితీల ఏర్పాటు ఇంకా జరగకుండా ఉంటే సుపరిపాలన ఎలా సాధ్యమవుతుంది. ఎనిమిది ఏళ్ల క్రితం ఏర్పడిన పరిగి నూతన మునిసిపాలిటీ ప్రజలపై పన్నుల భారానికే తప్ప పన్నుల భారం పెరిగినట్టుగా పట్టణ అభివృద్ధి సూచికలైన అంతర్గత రోడ్లు, అండర్ గ్రౌండ్ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు, అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ, పార్కుల అభివృద్ధి, పట్టణ సుందరీ కరణ మరియు నూతన మున్సిపల్ భవన నిర్మాణము మొదలగు మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైందని చెప్పాలి. తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నటువంటి పరిగి మున్సిపల్ లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, దోమ మండలం సంజీవ్ నగర్ లోని సంజీవ స్వామి ఆలయం అభివృద్ధి మరియు నియోజకవర్గమంతా ఉన్న ఆలయం భూముల పరిరక్షణకు ప్రభుత్వ చర్యలు శూన్యం. విద్యాభివృద్ధిలో భాగంగా పరిగిలో ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మరియు స్టడీ సర్కిల్ ఏర్పాటు కోసం ప్రజలు ఇంకెంతకాలం వేచి చూడాలిరైతుల అభివృద్ధి కోసం ఇప్పటి వరకు ప్రతిపాదనలే లేని పరిగిలో కోల్డ్ స్టోరేజీ గోడౌన్ ఏర్పాటు ఎప్పటివరకు జరుగుతుంది. సుమారుగా ఒకే రకమైన పరిస్థితులు ఉన్నప్పటికీ హైదరాబాద్ వరంగల్ హైవే ఎప్పుడో పూర్తయింది కానీ హైదరాబాద్ పరిగి హైవే ఎప్పటికీ పూర్తవుతుందో ప్రభుత్వమే ప్రజలకు చెప్పాలి. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తయినా ఇప్పటికీ పటిష్టమైన గుంతలు లేని మంచి శాశ్వత రోడ్లు లేని ఎన్నో గ్రామాలకు రోడ్లు వేయడానికి ఇంకా ఎంత కాలం పడుతుంది. ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అదేవిధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే నాయకులు కావున ప్రజలందరూ అభివృద్ధి కోసం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రభుత్వంతో పని చేయించుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతున్నాము.



ముకుంద నాగేశ్వర్, టీజేఏసీ చైర్మన్ వికారాబాద్ జిల్లా

# జి.ఎస్.టి తగ్గింపు ప్రజలకు దసరా కానుక

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**సెప్టెంబర్ 24 సమయజ్యోతి**

భద్రాచలంలోని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ కుంజా ధర్మా నివాసంలో ఈరోజు ఉదయం ప్రెస్ మీట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్ను భారాన్ని తగ్గించడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. దేశానికి లిస్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 80 శాతం వస్తువులపై పన్నులు తగ్గించడం ఇదే మొదటిసారి జరుగుతుందని, ఈ నిర్ణయాన్ని చారిత్రకంగా అభివర్ణించారు. ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం ఐదు పన్ను స్లాబులను రద్దు చేసి మూడు అంచెల విధానాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. నిత్యావసర వస్తువులకు 5%, సాధారణ వస్తువులకు 18%, విలాసవంతమైన మరియు హానికరమైన వస్తువులకు 40% పన్ను విధించబడుతున్నదని చెప్పారు. 99% నిత్యావసర వస్తువులను 5% స్లాబ్‌లోకి మార్చడం ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని అలాగే మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశ అభివృద్ధికి దోహదం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం 'ఆత్మనిర్భర్ భారత్' వైపు తీసుకుంటున్న దిశలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో డాక్టర్ టీ. పాపయ్య బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు మలిశెట్టి రామ్మోహన్ రావు, ఓబీసీ మోర్చ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, రామాచారి, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు, అఖిల భారత మానవ హక్కుల సంఘం అధ్యక్షులు కృష్ణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# భూనిర్వాసితులకు అండగా సీపీఐ(ఎం)

## శాస్త్రీయంగా ఆర్ఆర్ఆర్ ఏరియల్ అలైన్ మెంటు ఉండాలి

## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి రామకృష్ణ



జిల్లాలో లో ఆయా ప్రాజెక్టుల మూలంగా భూమిని నష్టపోయే నిర్వాసితులకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని జాతీయ రోడ్డు ప్రాజెక్టులతోపాటు ప్రాంతీయ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) నిర్మాణం సందర్భంగా భూములను కోల్పోయే పేద రైతులకు బాధితులకు అండగా ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని ప్రకటించారు. బుధవారం పూడూరు మండల్ మంచన్పల్లి కంకల్, గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించాం. రైతుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆర్ఆర్ఆర్ ఏరియల్ బాధితులతో సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆయా ప్రాజెక్టులు, పథకాలను అమలుచేస్తున్న సందర్భంగా అత్యధికంగా భూసేకరణ చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో 23 గ్రామాలలో భూమిని పేద రైతులు కోల్పోతున్నారు. దీనిమూలంగా పేద ప్రజలు, రైతులు తమకున్న కొద్దిపాటి భూములను కోల్పోవాల్సి వస్తున్నదని చెప్పారు. రైతులు బలవంతంగా భూములు తీసుకుంటే సహించబోమన్నారు. ఆర్ఆర్ఆర్ ఏరియల్ ఆలైన్మెంటు శాస్త్రీయంగా జరగాలని చెప్పారు. నిర్వాసితులు సమస్యలు తెలుసుకుని ఉద్యమించనున్నట్లు తెలిపారు. రైతులు, స్థానిక పేదలకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమిస్తామని అన్నారు.భూ నిర్వాసీతుల కోసం పోరాటంఆర్ఆర్ఆర్,ఏరియల్. భూసేకరణ సందర్భంగా వేలాది ఎకరాలు నష్టపోతున్న రైతులు, పేదల ప్రజల తరపున సీపీఐ(ఎం) పోరాటం చేస్తుంది. ఈ ప్రాజెక్టు భారీస్థాయిలో రైతుల భూములను తీసుకోవడం ఎంతమాత్రం సరికాదు. రైతుల ప్రయోజనాల కోసం సీపీఐ(ఎం) పోరాడుతుంది,చట్ట ప్రకారమే భూసేకరణ చేయాలి.ఆర్ఆర్ఆర్తోపాటు ఇతర ప్రాజెక్టుల కోసం చట్ట ప్రకారమే భూసేకరణ చేయాలి. పర్యావరణం గురించి పట్టించుకోవాలి. ప్రభుత్వం కోసం చేస్తే 70 శాతం రైతులు, ప్రజలు ఒప్పుకోవాలి. ప్రయివేటు కోసం చేస్తే 80 శాతం అంగీకరించాలి. ప్రభుత్వ భూమిని అయినా పట్టా భూమితో సమానంగా ఖాస్తులో ఉండే రైతులకు పరిహారమివ్వాలి. ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములే తీసుకోవాలి. రైతులు, పేదలని ముట్టుకోవద్దు. 2013 భూసేకరణచట్టాన్ని అమలుచేయాలి.



పరిహారం విషయంలో రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు. అన్నారు ఈ కార్యక్రమంలో మంచన పల్లి, కంకల్ గ్రామస్తులు పాల్గొన్నారు రామచంద్రయ్య శ్రీనివాస్ జంగయ్య చంద్రయ్య అంజయ్య రవికుమార్ సర్వేశ్ వెంకటేష్ రాములు మల్లేశం శివయ్య మల్లయ్య బాబు తదితరులు పాల్గొన్నారు

# నేడు దేవరకద్ర లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు

## -సదస్సుకు హాజరుకానున్న మందకృష్ణ మాదిగ

దేవరకద్ర,సమయజ్యోతి సెప్టెంబర్ 24

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో గురువారం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు విహెచ్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బీకే నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి నరేందర్ బుధవారం తెలిపారు.స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు జరుగు ఈ సదస్సుకు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచి ఇస్తున్నారన్నారు.. -నీ తెలంగాణలో రూ.6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశారని వారు ఆరోపించారు. 2023 ఎన్నికల



సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ. 4 వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారన్నారు.ఈ నెల ఓటు వేయండి,వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా తెలంగాణ నలుమూల తిరుగుతూ 25 వ తేదీన మంద కృష్ణ మాదిగ దేవరకద్ర కు వస్తున్నారన్నారు. కావున దేవరకద్ర నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు శ్రీనివాస్ గార్డెన్ లో జరిగే మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు టైగర్ జంగన్న మాదిగ, విహెచ్పిఎస్ మండలం అధ్యక్షులు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు శ్రీరాములు, వీహెచ్పీఎస్ మండలం నాయకురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....

పరిగి,సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 24, 2025,

వికారాబాద్ జిల్లా, దోమ మండల పరిధిలోని కొండాయిపల్లి గ్రామంలో ఈనెల 28వ తేదీన జరగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంకు సంబంధించిన గోడపత్రికను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి బోధనలు ఎల్లప్పుడూ సమాజానికి మార్గదర్శకమని, యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కొండాయిపల్లి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర,సమయజ్యోతి సెప్టెంబర్ 24

నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన మాల యాదయ్య నూతనంగా ఏర్పాటు చేసిన 7 హిల్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను బుధవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రుచికరమైన ఆహారంతో పాటు పరిశుభ్రతను అందించాలని సూచించారు. అలాగే రెస్టారెంట్ యజమాని మాల యాదయ్యకు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ను రెస్టారెంట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శేఖర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు ఎర్ర శేఖర్ యువసేన నాయకుడు పెద్ద చింతకుంట వేణుగోపాల్ తెలిపారు.



# ఇంటి వాస్తు పూజలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

దేవరకద్ర,సమయజ్యోతి సెప్టెంబర్ 24

నారాయణపేట జిల్లా మరికల్ మండలం మరికల్ లో పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి నూతన ఇంటి గృహవాస్తు పూజా కార్యక్రమానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటి యజమానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ను ఇంటి యజమానులు ఘనంగా సన్మానించి సత్కరించారు.








# దుర్గామాత మాల వేసిన బాలిక

దేవరకద్ర,సమయజ్యోతి సెప్టెంబర్ 24

నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన గోపాల్ కూతురు అలేఖ్య బుధవారం దుర్గామాత మాల వేసింది. ఈమెకు చిన్నప్పటినుంచి దేశభక్తి చాలా ఎక్కువ. అందులో భాగంగానే ఆమె దుర్గామాత మాల వేసింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అలేఖ్య ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువతులు, బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# గ్రూప్-1 మెయిన్స్‌పై హైకోర్టు తీర్పు

## -బిజెపి, బిఆర్ఎస్ విమర్శకులకు చెంపపెట్టు

## -కాంగ్రెస్ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలపై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం ఇచ్చిన తీర్పు విమర్శకులకు కనువిప్పుకావాలని కాంగ్రెస్ తెలిపింది. ఈ అంశంపై అధికార కాంగ్రెస్ పార్టీ స్పందించింది. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని బద్నాం చేద్దామనుకున్న వాళ్లకి.. ఈ కోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. గ్రూప్ -1 ర్యాంకర్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాదు.. ఈ పరీక్షల రద్దు చేయడం ద్వారా ర్యాంకర్ల తల్లిదండ్రులను తీవ్ర ఆవేదనకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. బీఆర్ఎస్ పార్టీ ఒక్క గ్రూప్ -1 పోస్టు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉద్యోగాలు రాకుండా అడ్డుకొని.. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటు- న్నారంటూ బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. అలాంటి వేళ.. కోర్టు తీర్పుతో న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని సామా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గ్రూప్ 1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని.. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలను రద్దు చేయాలంటూ కొందరు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. ఈ పరీక్షల జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలని.. లేకుంటే ఆ పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయించింది. అందులో భాగం దీనిపై తెలంగాణ హైకోర్టును టీ-జీపీఎస్సీ ఆశ్రయించింది. ఇక మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల్లో పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఎవరో ఒకరు తప్పు చేయడం వల్ల.. మొత్తం అందరిని శిక్షించడం సబబు కాదంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మంగళవారం అంటే.. సెప్టెంబర్ 23వ తేదీ.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆ క్రమంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు ధర్మాసనం నిశితంగా పరిశీలించింది. అందులో భాగంగా ఈ కేసు తీర్పులో వినియోగించిన పదాలు.. చేసిన వ్యాఖ్యల పట్ల ధర్మాసనం పలు సందేహాలు వ్యక్తం చేసింది.

# మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

## -రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు-ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌలిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యూమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రి-టైనింగ్ వాల్ తో పాటు-, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ కఒ÷ు నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు-, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటు-ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ-టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.





# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై న్యాయ విచారణ

## రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ డిమాండ్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది. ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమాదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరిచింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది. ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతోపాటు- హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్ఐపీ పేర్కొంది.

# రాజేంద్రనగర్‌లో వ్యక్తి దారుణహత్య

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వ్యవసాయ వర్సిటీ సమీపంలో బెంగుళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గుర్తు తెలియని మృతదేహం రక్తం మడుగులో పడి ఉంది. అతి కిరాతకంగా కత్తితో గొంతుకోసి హత్య చేసినట్లు- ఆనవాళ్లు ఉన్నాయి. ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేసినట్లుగా పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాల సేకరిస్తున్నారు. వరుస హత్యలతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. గత వారం మహిళను అత్యాచారం చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. మంగళవారం మైలార్ దేవుపల్లిలో ఓ వ్యక్తిని హత్య చేసేందుకు సుపారీ తీసుకున్న విషయం విదితమే.

# ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

## మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం

## సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శు క్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

# వారిని నేను ఆహ్వానిస్తున్నా

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

-రాష్ట్ర సాధన కోసం అందరం కలిసి పని చేసి విజయం సాధించామన్న కవిత

-తదుపరి లక్ష్యం సామాజిక తెలంగాణ కోసం అందరం కలిసి సాగుదామని పిలుపు

-జాగృతిలో చేరే కొత్తవారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని హామీ



సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈరోజు ఆమె మాట్లా డుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధిం చేందుకు మనమందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని గుర్తు చేశారు. తదుపరి లక్ష్యమైన సామాజిక తెలంగాణను సాధించే దిశగా మనమందరం కలిసి ముందుకు సాగు దామని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పాటుపడదామని కవిత అన్నారు. పునరేకీకరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడి తాము పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని ముందుకు వచ్చిన రంగారెడ్డి జిల్లావాసులను ఆమె సాదరంగా ఆహ్వానించారు. జాగృతిలో ఇదివరకే ఉన్న నాయకత్వంతో పాటు, కొత్తగా చేరుతున్న వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంతో సహా నగరంలోని హైడ్రా బాధితులైన పేదల తరఫున తాము పోరాడుతామని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్‌లో చేరిన శంషాబాద్ బిజెపి నేత

**హైదరాబాద్,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

శంషాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడిగా ఉన్న కొలను ప్రదీప్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీ-ఆర్ అన్నారు. కొలను ప్రదీప్ రెడ్డితో పాటు- ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

# అన్నపూర్ణ అవతారంలో కనకదుర్గమ్మ

## ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అలంకారం

## వేకువజాము నుంచే ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తజనం

**విజయవాడ,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రోత్సవాలు మూడో రోజు అట్టహాసంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మ బుధవారం అన్నపూర్ణగా అభయం ఇచ్చారు. దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. దుర్గమ్మ తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో.. రెండో రోజు వేదమాత శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముచ్చటగా మూడోరోజు.. అంటే బుధవారం అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. ఉదకం నారాయణ స్వరూపమని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే బుద్ధి వికాసం, సమయస్ఫూర్తి, కుశలత, వాక్‌శుద్ధి సిద్ధిస్తాయని శాస్త్ర పండితులు ఉవాచ. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని చెబుతారు. అన్నపూర్ణాదేవి రూపం విశిష్టమైనది.. ఎందుకంటే.. ఎడమ చేతిలో బంగారు పాత్రతోపాటు– తన భర్త ఈశ్వరునికి భిక్ష అందించే రూపంలో అన్నపూర్ణను దర్శించుకుంటే ఆకలి బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రూపంలో అమ్మవారిని ధ్యానిస్తే.. ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అమ్మవారి చేతిలోని అక్షయ పాత్ర సకల శుభాలను కలిగిస్తుంది. లోకంలో జీవుల ఆకలి తీర్చడంకన్నా మించినది ఏదీ లేదని ఈ అలంకారం వెనుక ఉన్న అర్థం పరమార్థం.. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. అన్నపూర్ణాదేవి స్తోత్రాలతోపాటు– ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరిని పారాయణం చేస్తే శుభ ఫలితాలు సంప్రాప్తిస్తాయని పెద్దలు చెబుతారు. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. తెల్లవారుజామున 4 గంటలకే అమ్మ వారని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మంగళవారం ఒక్క రోజు అమ్మవారిని లక్ష మంది భక్తులు దర్శించుకున్నారని దేవాలయ ఉన్నతాధికారులు వెల్లడించారు. అలాగే ప్రసాదం, దర్శన టికెట్ల ద్వారా దేవస్థానానికి భారీగా ఆదాయం వచ్చిందని తెలిపారు. దసరా నవరాత్రులు నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు– చేసింది. అదీకాక.. విజయవాడలో కృష్ణా నదికి వరద పోటెత్తింది. దీంతో నదీ ఘాట్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం విద్యుత్, నీటి పారుదల, దేవాదాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కమిషనర్ సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి దర్శనాల కోసం రద్దీ కొనసాగింది. పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ఇక ప్రసాద విక్రయాలు, టిక్కెట్ల అమ్మకాలతో రెండో రోజు సాయంత్రం 5 గంటలకే ఆలయానికి రూ.25.48 లక్షల ఆదాయం సమకూరినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. రూ.300 టిక్కెట్లపై రూ.8.99 లక్షలు, రూ.100 టిక్కెట్లపై రూ.3.16 లక్షలు, లడ్డూ ప్రసాద విక్రయాలపై రూ.11.53 లక్షల ఆదాయం వచ్చినట్లు–గా ఈవో వీకే శీనానాయక్ వెల్లడించారు. ఇంకోవైపు నగరంలో



విజయవాడ ఉత్సవ్ అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ ఉత్సవ్‌కు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో భారీగా పోలీసులు మోహరించారు.

# ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ పిటిషన్

## -స్పీకర్ తదితరులకు హైకోర్టు నోటీసులు

## -విచారణ అక్టోబర్ 4కు వాయిదా

**అమరావతి,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులుగా ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. గతంలో జగన్ వేసిన పిటీ–షన్‌ను కూడా ఈ పిటిషన్‌కు కలపాలని ఆదేశించింది. గతంలో జగన్ రాసిన లేఖపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను తామెలా ఇస్తామని ప్రశ్నించారు. రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనలు అంగీకరించవని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ రూలింగ్‌పై హైకోర్ట్‌ను జగన్ ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు విచారణను అక్టోబర్ 4కు వాయిదా వేసింది.

# రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యం స్వాధీనం

## మండలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**అమరావతి,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

పౌరసరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు– తెలిపారు. కాకినాడ పోర్టులో 3, విశాఖలో 3, నెల్లూరులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు– చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నట్లు– వివరించారు. -కై–కలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# రెండోరోజూ కొనసాగిన ఉప్పాడ ఆందోళన

## -రహదారులను దిగ్బంధనం చేసిన మత్స్యకారులు-కలెక్టర్, పోలీస్ అధికారులు వచ్చినా వినని జాలర్లు

**కాకినాడ,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున ఆయన హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని, మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఉప్పాడ, మూలపేట, కోనపాపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు. జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పెద్దగాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యకారుడికి రూ.11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహాలోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు రూ.50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని కోరారు.




మత్స్యకారులు సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ పోలీస్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. సమస్య డిప్యూటీ– పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లిందని మత్స్యకారుల పెద్దలను కమిటీగా నియమించి అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించినట్లు– తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు, పవన్ కళ్యాణ్ కి అస్వస్థతకు గురి కావడంతో రాలేకపోతున్నట్లు– తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఆలోచించి మత్స్యకారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించి ఆందోళన విరమించాలని తెలిపారు. దీంతో మత్స్యకారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని ఏకకంఠంతో మత్స్యకారులు తెలపడంతో జిల్లా అధికారులు తిరిగి వెళ్లిపోయారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డులో రాకపోకలను మత్స్యకారులు నిలుపుదల చేశారు. కోనపాపేట నుండి ఉప్పాడ వరకు రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లకుండా రాళ్లు, కర్రలతో అడ్డుపెట్టడంతో బీచ్ రోడ్డు గుండా వస్తున్న వాహనదారులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంది.

# ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం వద్దే ఉండాలి

## -ప్రభుత్వానికి ఉండే బాధ్యత ప్రైవేట్‌కు ఎందుకు ఉంటుంది

## -పిపిపి విధానంపై గట్టిగా వ్యతిరేకించిన విపక్షనేత బొత్స

## -ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండలి నుంచి వాకౌట్

**అమరావతి,సెప్టెంబర్24(సమయజ్యోతి):**

ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతిలో ఉంటేనే న్యాయం జరుగు తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.. మండలిలో విపక్షనేత మాట్లాడుతూ..పీపీపీ మోడ్ లో పెట్టిన కళాశాలలు ఫెయిల్ అయ్యాయని.. ప్రభుత్వం ఆధ్వర్యంలో కళాశాలలకు ఉండే బాధ్యత ప్రైవేటీకరణ జరిగితే ఉండవన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చరిత్రహీనులుగా మిగులుతామని ఫైర్ అయ్యారు. తాము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని.. కానీ విద్య, వైద్యం ప్రైవేట్ విధానానికి వ్యతిరేకమన్నారు.. వీటితో వ్యాపారం చేయాలని ఎవరైనా చూసినా వదిలి పెట్టమన్నారు. తాము ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని.. అప్పుడు వాళ్ళ సంగతి చూస్తామన్నారు.. కరోనా లాంటి విపత్తులు సంభవిస్తే స్పెషాలిటీ– ఆస్పత్రుల అవసరం ఉంటుందని.. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.. వైద్యాన్ని, చదువును డబ్బులతో సభ్యులు కొలవటం సరికాదన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ అయినా స్వతంత్ర సంస్థ కాదని.. వాళ్ళు ప్రజలకు సేవ చేయటం కోసం పనిచేయరని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా ఎంతసేపు ప్రైవేట్ ప్రైవేట్ అంటారని.. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారన్నారు.. విద్యా, వైద్యం కమర్షియల్ కాదు.. గత ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకువచ్చారని మేం మద్దతుగా మాట్లాడటం లేదన్నారు.. మంచి ఎవరు చేసిన మంచి అనాలి.. అందుకే ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు గుర్తుంచుకుంటున్నామని చెప్పారు.. పీపీపీ అంటే వాళ్లకు అద్దెకు ఇవ్వటమే అని మీరే చెప్పారు.. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఇల్లు ఎలా చూసుకుంటాడు.. వాళ్లకు బాధ్యత ఉంటుందా..? పోర్టులు కూడా ప్రైవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ముడిపెడితే ఎలా..? సంక్షేమం ప్రభుత్వ బాధ్యతా? ప్రభుత్వం బేషజాలకు పోకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. మీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నాం.. మేం ఎప్పుడు మొదలు పెట్టాం.. కోవిడ్ సమయంలో ఎవరైనా బయటకు వచ్చారా..? మీ నాయకుడు కోవిడ్ సమయంలో హైదరాబాద్ నుంచి బయటకు వచ్చారా..? పూర్తిస్థాయిలో పనులు జరగాలనే కొంత సమయం పడుతుంది కదా? మీరు చేయాల్సిన పనులు ఆపి మాపై నిందలు వేస్తున్నారు.. ఇప్పుడు పెట్టే ఖర్చు ఎవరి జేబులోంచి ఇవ్వటం లేదు. నాబార్డు నిధులు వాడుకోవచ్చు.. మాట్లాడితే పులివెందుల కళాశాలకు ఖర్చు పెట్టారు అంటారు.. అది రాష్ట్రంలో లేదా.. మేం అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ– మేమే చేశాం.. ప్రజారోగ్యాన్ని ప్రైవేటు–తాకట్టు– పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మీ లావాదేవీల కోసం, తాబేదార్ల కోసం ప్రైవేటుపరం చేయటానికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు– ప్రకటించి వెళ్లిపోయారు..

# ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

## -మత్స్యకారులు,అధికారులు,నేతలతో కమిటీ-అసెంబ్లీ కారణంగా ఇప్పుడే రాలేపోతున్నా

## -డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

**అమరావతి,సెప్టెంబర్ 24(సమయజ్యోతి):**

ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు– చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు– ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటు–న్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు– జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ– దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ– సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని.. ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు– తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట



జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో వ్యవసాయ అధికారి జయశంకర్....

**వికారాబాద్, సమయజ్యోతి ప్రతినిధి, సెప్టెంబర్, 24, 2025,**



వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారి జయశంకర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల వలలో చిక్కాడు.అధికారిక సమాచారం ప్రకారం – ఫర్టిలైజర్ షాప్ అను మతుల కోసం జయశంకర్ ఒక వ్యక్తి వద్ద నుండి 1 లక్ష లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదు అందుకున్న ఏసీబీ అధికారులు ఉచ్చుపన్నారు. బుధవారం జయశంకర్ 50 వేల రూపాయలు లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ బృందం అతడిని రంగేహస్తులుగా అరెస్ట్ చేసింది. అనంతరం అతని నివాసం, కార్యాలయంపై కూడా దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.ఈ ఆపరేషన్‌ను వికారాబాద్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విజయవంతంగా పూర్తి చేసింది.ప్రస్తుతం జయశంకర్‌ను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి, తదుపరి విచారణకు పంపినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు....



# పాకిస్తాన్ ఫైనల్ అవకాశాలు సజీవం

సూపర్ 4లో తమ రెండో మ్యాచ్‌లో నెగ్గిన పాకిస్తాన్ ఫైనల్ అవకాశాలను పాకిస్తాన్ సజీవంగా ఉంచుకుంది. తొలి మ్యాచ్?లో భారత్?తో ఓడిన పాక్, తాజాగా శ్రీలంకతో పోరుతో నెగ్గింది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ అతి కష్టంమీద ఛేదించింది. చిన్న టార్గెట్?కే పాకిస్థాన్ చెమటోడ్చింది. 18ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పాక్ లక్ష్యాన్ని అందుకుంది. నవాజ్ (38 పరుగులు బీ 24 బంతుల్లో 3X4, 3X6), తలాత్ (32 పరుగులు 30 బంతుల్లో 4X4) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. లంక బౌలర్లలో తీక్షణ, హసరగం చెరో 2 వికెట్లు, చమీర 1 వికెట్ పడగొట్టారు. శ్రీలంకను తక్కువ స్కోర్?కే పరిమితం చేసిన పాకిస్థాన్, బ్యాటింగ్?లో అంత ఈజీగా రాణించలేదు. ఓ దశలో 11.1 ఓవర్లకు 80 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ నవాజ్, తలాత్ జాగ్రత్తగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేస్తూ విజయం వైపు నడిపారు. అతి కష్టంమీద విజయం అందించి, పాక్?ను ఫైనల్ రేసులో నిలిపారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులే చేయగలిగింది. అఫ్రిది ధాటికి 18 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. నిసంక (8 పరుగులు), కుషాల్ మెండీస్ (0) ఔటయ్యారు. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. కెప్టెన్ అసలంక (20 పరుగులు), కుశాల్ పెరీరా (15 పరుగులు) ఇన్నింగ్స్‌ను కాస్త చక్కదిద్దారు. ఆ తర్వాత మళ్లీ పట్టు కోల్పోయింది. కమిందు మెండిస్ (50 పరుగులుబీ 44 బంతుల్లో 3X4, 2X6) పోరాటంతో శ్రీలంక ఆ మాత్రం గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఓ దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆ జట్టును కమిందు ఆదుకున్నాడు. చివర్లో హసరంగ (15 పరుగులు), కరుణరత్నే (17) తలో చేయి వేశారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 3, రవూఫ్, హుస్సేన్ తలాత్ 2 వికెట్లతో ఆ జట్టును దెబ్బతీశారు.

# అమెరికా క్రికెట్‌పై ఐసీసీ వేటు!



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీ తమ ప్రకటనలో ఈ సస్పెన్షన్‌కు గల పలు ప్రధాన కారణాలను స్పష్టం చేసింది. అమెరికా క్రికెట్ సంస్థ తమ సభ్యత్వ బాధ్యతలను నియమాలను సరిగా పాటించడంలో పదే పదే విఫలమైంది. ఒక పటిష్టమైన పాలనా వ్యవస్థను రూపొందించుకోవడంలో విఫలం కావడం ఈ నిర్ణయానికి ముఖ్యం కారణం. అమెరికా క్రికెట్ యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ నుండి నేషనల్ గవర్నింగ్ బాడీ హెూదా పొందలేకపోయింది. ఇది ఒక జాతీయ క్రీడా సంస్థకు తప్పనిసరి.అమెరికా క్రికెట్ తీసుకున్న కొన్ని చర్యలు అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ క్రికెట్ క్రీడకు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. ఇది కూడా సస్పెన్షన్‌కు ఒక ప్రధాన కారణం.ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐసీసీ ఒక సంవత్సరం గడువు ఇచ్చినా, అమెరికా క్రికెట్ దాన్ని పాటించలేకపోయింది. అందుక, ఈ క్రీడ దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడేందుకు సస్పెన్షన్ తప్పనిసరైందని ఐసీసీ పేర్కొంది.ఈ సస్పెన్షన్ అమెరికా జాతీయ జట్ల ఆటగాళ్లను ప్రభావితం చేయకుండా ఐసీసీ చర్యలు తీసుకుంది. అమెరికా పురుషుల, మహిళల జట్లు యథావిధిగా ఐసీసీ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అనుమతించింది. దీనితో పాటు లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలనే ప్రయత్నాలు సజావుగా సాగేలా చూడటానికి కూడా ఐసీసీ హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి జాతీయ జట్ల నిర్వహణ, పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ఐసీసీ లేదా దాని ప్రతినిధులు పర్యవేక్షిస్తారు. దీని వల్ల ఆటగాళ్లకు మద్దతు లభించడంతో పాటు భవిష్యత్తు టోర్నమెంట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సన్నాహాలు చేసుకోవచ్చు.అమెరికా క్రికెట్ తమ సభ్యత్వాన్ని తిరిగి పొందడానికి ఐసీసీ ఓ మార్గాన్ని చూపించింది. దీని కోసం ఒక సాధారణీకరణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ అమెరికా క్రికెట్‌తో కలిసి పనిచేసి, పాలనాపరమైన, ఆర్థికపరమైన, నియమ నిబంధనలకు సంబంధించిన సంస్కరణలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సంస్కరణలు ఎంతవరకు పురోగతి సాధించాయో కూడా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీ సూచనలను అమలు చేసి ఐసీసీకి సంతృప్తి కలిగేలా సంస్కరణలు చేపడితేనే అమెరికా క్రికెట్ సభ్యత్వం తిరిగి పునరుద్ధరించబడుతుంది.అమెరికాలో క్రికెట్‌కు సంబంధించిన వివాదాలు ఇదే మొదటి సారి కాదు. గతంలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా క్రికెట్ అసోసియేషన్ సంస్థను కూడా ఇదే తరహా పాలనా వైఫల్యాల కారణంగా 2017లో ఐసీసీ బహిష్కరించింది. దాని స్థానంలో అమెరికా క్రికెట్ ఏర్పడింది. 2024లో వెస్టిండీస్‌తో కలిసి టీ20 ప్రపంచ కప్ ను విజయవంతంగా నిర్వహించినప్పటికీ.. అమెరికా క్రికెట్ బోర్డు తమ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోలేకపోయింది. గత సంవత్సరం ఐసీసీ వార్షిక సమావేశంలో దీనికి ఒక ఏడాది గడువు ఇచ్చినా.. ఆ గడువు ముగియడంతో ఈ సస్పెన్షన్ నిర్ణయం తప్పనిసరైంది. ఈ తాజా పరిణామం అమెరికాలో క్రికెట్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.

# ఆసీస్‌కు భారీ ఆధిక్యం!

## ఆస్ట్రేలియా-ఏతో సన్నాహక సిరీస్

## తీవ్రంగా నిరాశపరిచిన భారత ఆటగాళ్లు

ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ సిరీస్‌లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. వెస్టిండీస్ పర్యటనకు ముందు సన్నాహకంగా ఈ సిరీస్ ఆడుతున్న భారత ఆటగాళ్లు తీవ్రంగా నిరాశపర్చారు. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్(11), దేవదత్ పడిక్కల్(1), ధ్రువ్ జురెల్(1), తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.సాయి సుదర్శన్(140 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 75) ఒక్కడే హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా.. నారయణ్ జగదీషన్(45 బంతుల్లో 6 ఫోర్లతో 38)పర్వాలేదనిపించాడు. దాంతో భారత్-ఏ జట్టు 52.5 ఓవర్లలో 194 పరుగులకు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్లలో హెన్రీ థోర్న్టన్(4/36) నాలుగు వికెట్లు తీయగా.. టాడ్ మర్ఫీ(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. విల్ సథర్లాండ్, కోరీ రోచిసియోలి, కూపర్ కొన్నోలీ చెరో వికెట్ తీసారు. దాంతో ఆస్ట్రేలియాకు 226 పరుగుల భారీ భాగస్వామ్యం దక్కింది.ఈ భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 16 పరుగులు చేసింది. క్రీజులో కెప్టెన్ నాథన్ మెక్స్వీనీ(11 బ్యాటింగ్) ఉండగా.. సామ్ కోన్‌స్టాన్(3), కాంప్‌బెల్ కెల్లవే(0), ఒలివర్ పీక్(1) నిరాశపర్చారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోర్ చేసింది. జాక్ ఎడ్వర్డ్స్(88), నాథన్ మెక్స్వీనీ(74), టాడ్ మర్ఫీ(76) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(5/107) ఐదు వికెట్లు తీయగా. గుర్నూర్ బ్రార్ (3/75) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ చెరో వికెట్ తీసారు. వెస్టిండీస్‌తో సిరీస్‌కు ముందు భారత ఆటగాళ్ల వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది.





# బంగ్లాపై సరికొత్త చరిత్రకు సిద్ధమైన హార్దిక్

సియా కప్ సూపర్ ఫోర్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాత, భారత క్రికెట్ జట్టు ఇప్పుడు బంగ్లాదేశ్‌తో తలపడేందుకు సిద్ధంగా ఉంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. బంగ్లాదేశ్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి హార్దిక్ పాండ్యాపైనే ఉంటుంది. చరిత్ర సృష్టించడానికి అతను మైదానంలోకి దిగనున్నాడు. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ అంతర్జాతీయ టీ20ల్లో ఒక ప్రధాన మైలురాయిని చేరుకోవడానికి కేవలం మూడు వికెట్ల దూరంలో ఉన్నాడు. బంగ్లాదేశ్‌పై చరిత్ర సృష్టించాలని అతను లక్ష్యంగా పెట్టుకున్నాడు. అతను మూడు వికెట్లు పడగొట్టగలిగితే 100 వికెట్లు చేరుకుంటాడు. ఈ ఘనత సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా నిలుస్తాడు. ఈ ఘనత సాధించిన ఏకైక ఆటగాడు ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్. ఈ ఆసియా కప్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఘనత సాధించాడు.ఈ ఫార్మాట్‌లో హార్దిక్ పాండ్యా భారత జట్టు తరపున రెండవ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్, 118 మ్యాచ్‌ల్లో 26.63 సగటుతో 97 వికెట్లు పడగొట్టాడు. అర్షదీప్ సింగ్ అగ్రస్థానంలో ఉన్నాడు. హార్దిక్ ఇప్పటివరకు నాలుగు ఆసియా కప్ మ్యాచ్‌ల్లో మూడు వికెట్లు పడగొట్టాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన చివరి సూపర్ 4 మ్యాచ్‌లో, అతను మూడు ఓవర్లలో 29 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ 103 మ్యాచ్‌ల్లో 13.93 సగటుతో 173 వికెట్లు పడగొట్టి, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.టీమిండియా సమీకరణం చాలా సులభం. బంగ్లాదేశ్ లేదా శ్రీలంకను ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించుకుంటుంది. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోతే వారు ఇతర జట్లపై ఆధారపడవలసి వస్తుంది. భారత జట్టు ఓడిపోతే, శ్రీలంక ఆశలు సజీవంగానే ఉంటాయి. అయితే, ఇది చాలా అసంభవం అనిపిస్తుంది.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో ఆసియా కప్‌లో రాణిస్తున్న టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్‌లో ఉన్నాడు . ఇక టీమ్‌ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్‌తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్ దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్‌ఇండియా ప్లేయర్లు ఉన్నారు. 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్‌తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్‌తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్‌గా అరుదైన ఘనత సాధించాడు. అభిషేక్ కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్‌టైమ్ బెస్ట్) ఉన్నారు.భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్‌కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్‌ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది. మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్‌లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు.



# పవన్ అభిమానుల సందడే సందడి

## ఐమాక్స్ వద్ద భారీ కటౌట్‌తో హంగామా



హైదరాబాద్ ప్రసాద్ ఐమాక్స్ వద్ద పవన్ కళ్యాణ్ అభిమానులు సందడి చేశారు. పవన్ నటించిన ఓజీ గురువారం విడుదల కానున్న సందర్భంగా అభిమానులు ఐమాక్స్ వద్ద భారీ కటౌట్‌ను ఏర్పాటు- చేసి బాణాసంచా వెలుగుల్లో దాన్ని ఆవిష్కరించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ప్రసాద్ ఐమాక్స్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. మరోవైపు బుధవారం రాత్రి 10 గంటల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లోన్రూ ఓజీ ప్రీమియర్ షోలు ప్రదర్శించనున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యాక్షన్ మూవీ ఓజి సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రీమియర్ షోస్ టికెట్స్ కు ఎక్కడాలేని డిమాండ్ ఉంది. మరి ముఖ్యంగా నైజాంలో ఒక్కో టికెట్ రూ. 1200 నుండి రూ. 2000 వరకు పలుకుతోందట. పవర్ స్టార్ కొడుకు అకిరా నందన్ క్షఏ సినిమాను ఎక్కడ చూడబోతు న్నాడు అనే క్యూరియాసిటీ- అందరిలోనూ నెలకొంది. అకిరా హైదరాబాద్ బాలానగర్ లో ఉన్న మైత్రి విమల్ థియేటర్ లో చూడబోతున్నాడు. అకిరాతో పాటు- దర్శక దిగ్గజం రాజమౌళి, కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కూడా ఈ ప్రీమియర్ కు రాబోతున్నాట్టు- తెలుస్తోంది. అకిరా వస్తుండడంతో ఈ ప్రీమియర్ ను భారీ స్థాయిలో సెలెబ్రేట్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు పవర్ స్టార్ అభిమానులు. మరోవైపు అనకాపల్లి నుండి అమెరికా వరకు ఓజి సెలెబ్రేషన్స్ ను కనివిని ఎరుగని రీతిలో చేస్తున్నారు ఫ్యాన్స్. వింటేజ్ పవన్ కళ్యాణ్ ను మరోసారి సిల్వర్ స్క్రీన్ పై చూడబోతున్నామని ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు.

# సాయిపల్లవికి కలైమామణి పురస్కారం

తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఎస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.



# సైయారా మోజులో కొట్టుకు పోయిన తన్వి ది గ్రేట్

## శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన




ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్విది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది.నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు..

విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు విడుదలవుతున్న

# పవన్ ఓజి

## మిరాయ్ థియేటర్ల ఓజి సందడి

పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యథాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.



# ఓజి కథపై పలు రకాల చర్చలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ సినిమా ఓజి ..యంగ్ దర్శకుడు సుజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. తమిళ భామ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటించాడు. టాలీవుడ్ సెన్సేషన్ తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను డివివి ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై దానయ్య నిర్మించారు. ఈ సినిమా పూర్తి అవుట్ అండ్ అవుట్ యాక్షన్ సినిమాగా వస్తోంది. ఇక కథ విషయానికి వస్తే ఒకప్పుడు ముంబై మాఫియాను ఏలిన గ్యాంగ్ స్టర్ ఓజి . ముంబై మొత్తాన్ని తన కనుసైగలతో శాసిస్తాడు. కానీ ఒక బలమైన కారణంగా ఉన్నట్టుండి మాఫీయాను వదిలేసి ఎక్కడో దూరంగా బ్రతుకుతుంతాడట. ఓజి వెళ్ళిపోవండం ఇమ్రాన్ హష్మీ మాఫియను తన గుప్పిట్లో పెట్టుకోవాలని, ఆధిపత్యం చెలాయించాలని చూస్తడట. ఈ క్రమంలో ఓజి ఫ్యామిలీ జోలికి వేల్తాడట. దాంతో అజ్ఞాతం వీడి ఈసారి తన కొడుకుని, ఫామిలీని రక్షించుకోవడం కోసం ముంబై తిరిగివచ్చిన ఓజి చేసే విధ్వంసం మాములుగా ఉండదట. ముంబై తిరిగి వచ్చిన ఓజీకి అలాగే ఓమికిమధ్య జరిగే సంఘర్షణ నెక్ట్స్ లెవల్ లో ఉండబోతుందట. కాస్త అటు- ఇటుగా ఈ సినిమా అజిత్ కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ ని పోలిఉంటుందని టాలీవుడ్ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్ గురించి మాత్రం ఓ రేంజ్ లో చెప్పుకుంటున్నారు.





EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685